# ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖానాలు...!

- ఆరు నెలల కింద పూర్తయినా జాప్యం ఎందుకో...!
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా... ప్రభుత్వ సంబందిత అధికారుల వైఫల్యమా..?



8లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 5, ఫిబ్రవరి 2024 8 పేజీలు

# భువనగిరిలో దారుణం..!



**వలిగొండభువనగిరి, ప్రభాతవార్త :** భువనగిరి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు విద్యార్థినిలు గదిలో ఉరేసుకున్న ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం .. హైద్రాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) అను ఇద్దరు విద్యార్థినిలు ఎస్సీ బాలికల హస్టల్‌లో ఉంటూ భువనగిరి పట్టణంలోని బీచ్ మహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు. వీరు ఇరువురు 7వ తరగతి విద్యార్థులను వేధింపులకు గురి చేసారంటూ నలుగురు 7వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు పాఠశాల పీఈటీకి ఫిర్యాదు చేశారు. ఆమె హస్టల్ వార్డెన్ శైలజకు సమాచారం ఇవ్వడంతో ఆమె భవ్య, వైష్ణవిలను మందలించడంతో పాటు హస్టల్‌లో జూనియర్, సీనియర్ విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

- ఇద్దరు 10వ తరగతి విద్యార్థినిలు ఆత్మహత్య
- ఎస్సీ బాలికల వసతి గృహంలో ఘటన
- వార్డెన్ మందలింపే కారణం ?
- ఒకే దగ్గర మమ్మల్ని సమాధి చేయాలని సూసైడ్ నోట్
- వసతి గృహం ముందు బైఠాయించిన మృతురాళ్ళ కుటుంబసభ్యులు
- ఓదార్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌రెడ్డి
- భయబ్రాంతులకు గురై హాస్టల్ నుండి ఇంటికి వెళ్తున్న విద్యార్థినిలు

వివరాలు 2లో..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 25 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ



# సీవోఈ సెట్‌కు 96.30 శాతం హాజరు

**పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్సీవో అరుణకుమారి**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** 2024 -2025 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లలో ప్రవేశానికై ఆదివారం నిర్వహించిన సీవోఈ సెట్ 2024 ప్రశాంతంగా జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 10,301 మంది విద్యార్థులకు గాను 9,920 మంది విద్యార్థులు హాజరైనట్లు 381 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యినట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్సీవో హెచ్.అరుణకుమారి తెలిపారు. 96.3 శాతం విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. నల్లగొండ జిల్లాలో 12 పరీక్ష కేంద్రాలు, సూర్యాపేట జిల్లాలో 7, యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 మొత్తంగా 25 కేంద్రాల్లో ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించామని అన్నారు.

2వ పేజీలో...




**ప్రభాతవార్త, సూర్యాపేట** :పార్లమెంట్ ఎన్నికల సీటు రోజు రోజుకు పెరుగుతుంది. వివిధ పార్టీల నాయకులు సభలు, సమావేశాలతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. మెజార్టీ స్థానాలను గెలిపించుకునే దిశగా సన్నాహాలు చేస్తున్నారు. ర్ట్రాషంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకై వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుంది. ఇప్పటికే లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఇంచార్జ్‌లను నియమించిన సంగతి తెలిసిందే. రెండు గ్యారెంటీలను సమర్ధవంతంగా అమలు చేస్తూ మరో రెండు గ్యారెంటీలను అమలు చేసేందుకు నిర్ణయించింది. రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200ల యూనిట్లలోపు ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహుల నుండి ధరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. శనివారంతో ధరఖాస్తుల స్వీకరణ ముగిసింది.

# ధరఖాస్తుల వెల్లువ

- టిక్కెట్లకై ఆశావాహుల ప్రయత్నాలు
- గ్యారెంటీల అమలుకై కాంగ్రెస్ ఫోకస్

వివరాలు 2లో..



# భువనగిరిలో దారుణం !

మొదటి పేజీ తరువాయి






అంతేకాకుండా ఈ విషయాన్ని భవ్య, వైష్ణవిల తల్లిదండ్రులకు చరవాణి ద్వారా సమాచారం చేరవేశారు. విషయం బయటకు తెలియడంతో భయాందోళనకు గురైన భవ్య, వైష్ణవిలు శనివారం సాయంత్రం వీరి గదిలో ఉండే విద్యార్థినిలు ట్యూషన్‌కు వెళ్ళగా మేము కొంచెం ఆలస్యం వస్తామని చెప్పి గదిలోనే ఉండిపోయారు. అయితే వారిని తీసుకురావాలని ట్యూషన్ టీచర్ తోటి విద్యార్థులను గదికి పంపించారు. గదికి వెళ్ళిన విద్యార్థినిలు తలుపులు తెరుచుకోకపోవడంతో కిటికి నుండి చూడగా భవ్య, వైష్ణవిలు ఫ్యాన్‌కు యూనిఫాం చున్నీలతో ఉరి వేసుకుని కన్పించారు. వారు వెంటనే ట్యూషన్ టీచర్‌కు విషయం చెప్పారు. వార్డెన్, ఇతర సిబ్బంది తలుపులు బలవంతంగా తీసి ఇద్దరిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే వారు మరణించారని వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకు తరలించి, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న భువనగిరి పట్టణ సీఐ సురేష్‌కుమార్ తెలిపారు.

### ఒకే దగ్గర మమ్మల్ని సమాధి చేయాలని సూసైడ్ నోట్

కాగా మృతురాళ్ళ గదిలో తోటి విద్యార్థినులకు దొరికిన సూసైడ్ నోట్‌ను పోలీసులకు అప్పగించారు. ఆ సూసైడ్ నోట్‌లో ఈ విధంగా ఉంది … "మేము వెళ్ళిపోతున్నందుకు అందరూ మమ్మల్ని క్షమించండి. మేము



చేయని తప్పుకు అందరూ మమ్మల్ని అంటుంటే ఆ మాటలు తీసుకోలేకపోతున్నాం. మా శైలజ మేడం తప్ప ఎవ్వరూ మమ్మల్ని నమ్మలేదు. మా బాధ ఎవరికి చెప్పుకోలేక వెళ్ళిపోతున్నాం. మా శైలజ మేడం నీ ఎవరు ఏమీ అనడానికి లేదు. మా అమ్మ వాళ్ల కంటే మమ్మలన్ని ఎక్కువగా చూసుకున్నారు, సారీ మేడం .. మా ఇద్దరినీ ఒకే చోట సమాధి చేయండి. మా ఆఖరి కోరిక ఇది.. కానీ మా మేడంని ఒక్క మాట కూడా అనకండి" అంటూ భవ్య, వైష్ణవి నోట్ రాశారు. భవ్య 3వ తరగతి నుండి ఇదే వసతి గృహంలో ఉంటున్నట్లు తెలిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన వీరి తల్లిదండ్రులు హైద్రాబాద్‌లో నివసిస్తున్నారు. ఏడవ తరగతి విద్యార్థినిలు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో భవ్య, వైష్ణవికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వార్డెన్ శైలజ తెలిపారు. కాగా ఘటనపై వసతి గృహంలోని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య గొడవలు జరిగాయని సమాచారం.

### వసతి గృహం ముందు బైఠాయించిన మృతురాళ్ళ కుటుంబసభ్యులు

ఇదిలా ఉండగా మృతురాళ్ళ తల్లిదండ్రులు మృతదేహాలతో బైఠాయించి ధర్నా నిర్వహించారు. విద్యార్థినిల మృతికి వార్డెన్, ఆయా, ఆటో డ్రైవర్‌లే కారణమని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతురాళ్ళ తల్లిదండ్రులను ఓదార్చారు. తక్షణ సహాయం కింద చెరి రూ.50వేల మొత్తం రూ.1లక్షను ఆర్థిక సహాయంగా అందజేశారు. ప్రభుత్వం తరుపున ఖచ్చితంగా అదుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థినిల ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించి దోషులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో మృతురాళ్ళ కుటుంబసభ్యులు ధర్నాను విరమించారు.





భయభ్రాంతులకు గురై హాస్టల్ నుండి ఇంటికి వెళ్తున్న విద్యార్థినిలు

ఇద్దరు విద్యార్థినిల ఆత్మహత్య సంఘటన చోటుచేసుకోవడంతో వసతి గృహంలోని మిగతా విద్యార్థినిలందరూ భయభ్రాంతులకు గురి తమ తమ ఇండ్లకు వెళ్ళిపోతున్నారు. ఆదివారం సాయంత్రానికి హస్టల్‌లో ఒక్క విద్యార్థిని కూడా లేకుండా అందరూ వెళ్ళిపోయారు.

# ధరఖాస్తుల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు గాను, 300లకు పైచిలుకు ధరఖాస్తులు వచ్చాయి. దీంతో ఎవరికి టిక్కెట్ ఇవ్వాలనే విషయమై స్క్రీనింగ్ కమిటీ చర్చించేందుకు సమావేశం కానుంది. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంది. శాసనసభ ఎన్నికల్లో సీట్లు ఆశించి బంగ పడ్డ వారికి మొదటి నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారికి లోక్ సభ ఎన్నికల్లో మరింత ప్రాధాన్యత కల్పించేందుకు అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు లోక్‌సభ నియోజకవర్గాలు ఉ న్నాయి. నల్లగొండ, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాల నుండి ఇప్పటికే సుమారు 20 మంది వరకు కాంగ్రెస్ నాయకులు టిక్కెట్ల కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. ఎవరి ప్రయత్నాలు వారు సాగిస్తున్నారు. సూర్యాపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి భంగపడ్డ పటేల్‌రమేష్‌రెడ్డి, నల్గొండ లోక్ సభ నుండి పోటీ చేసేందుకు టిక్కెట్ ఆశిస్తున్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కూడా టిక్కెట్ ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారనేది సమాచారం. కొంత కాలంగా పటేల్‌రమేష్‌రెడ్డి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీకి శ్రేణులను కాపాడుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో టిక్కెట్ ఇవ్వాలని ఆశిస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూతురు శ్రీనిధి రెడ్డి కూడా నల్లగొండ లోక్‌సభ స్థానంలో పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మాజీ మంత్రి కొందూరు జానారెడ్డి తనయుడు కొందూర్ జయవీర్‌రెడ్డి కూడా టిక్కెట్ సాధించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మిర్యాలగూడ, దేవరకొండ, నకిరేకల్ తదితర నియోజకవర్గాల నుండి కూడా పలువురు కాంగ్రెస్ నాయకులు టిక్కెట్‌ల కోసం పోటీ పడుతున్నారు. భువనగిరి నియోజకవర్గం నుండి చామల కిరణ్, కోమటిరెడ్డి పవన్, కుంభం కీర్తిరెడ్డి, చనగాని దయాకర్, పున్నా కైలాష్‌నేత తదితరులు టిక్కెట్లను ఆశిస్తున్నారు. ధరఖాస్తులను కూడా చేసుకున్నారు. త్వరలో నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల్లో భారీ బహిరంగసభలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. రాహూల్‌గాంధీ, ప్రియాంకగాంధీలను ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేలా మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు బాధ్యతలను తీసుకున్నారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ కూడా ఎన్నికల్లో సత్తా చాటుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లో సమావేశాలను నిర్వహించారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేసి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోతే ప్రజలకు తెలియపరిచి చైతన్య పరిచేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. త్వరలో సభలను కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపేందుకు ప్రయత్నిస్తుంది. కాగా బీజేపీ కూడా నియోజకవర్గ ఇంచార్జీలను నియమించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందేందుకు ప్రయత్నిస్తుంది. గ్రామాల వారీగా పార్టీని బలోపేతం చేస్తుంది. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుంది. లోక్‌సభ ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్ సభ స్థానాల్లో బీజేపీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేస్తుంది. త్వరలో బీజేపీ అగ్ర నాయకత్వాన్ని ఆహ్వానించి సభలు, సమావేశాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు, పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుంటున్నారు. టిక్కెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లోక్ సభ ఎన్నికల హడావుడి ఊపందుకుంది. ఆయా పార్టీల నాయకులు, పార్టీ శ్రేణులను ఏకం చేస్తూ ఎన్నికల్లో ఆధిపత్యాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తున్నాయి.

# సీవోఈ సెట్‌కు 96.30 శాతం హాజరు

మొదటి పేజీ తరువాయి

నల్లగొండ జిల్లాలోని 12 పరీక్ష కేంద్రాల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో 5339 మంది విద్యార్థులకు గాను 5141 మంది విద్యార్థులు హాజరు కాగా 198 మంది గైర్హాజరు అయ్యారు. 96.29 శాతం విద్యార్థులు పరీక్షలు రాసారు. సూర్యాపేట జిల్లాలోని 7 పరీక్ష కేంద్రాల్లో 391 మంది విద్యార్థులకు గాను 2984 మంది విద్యార్థులు హాజరు కాగా 107 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. 96.54 శాతం విద్యార్థులు పరీక్ష రాసారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 6 పరీక్ష కేంద్రాల్లో 1,871 మంది విద్యార్థులకు గాను 1795 మంది విద్యార్థులు హాజరు కాగా 76 మంది గైర్హాజరు అయ్యారు. 95.94 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యినట్లు ఆర్సీవో అరుణకుమారి తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం, పలు కేంద్రాలను ఆర్సీవో అరుణకుమారి అకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించారు. హాజరు శాతాన్ని ఛీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరిగింది. 9 గంటలకు విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. ఓఎమ్మార్ పద్ధతిపై పరీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా సాగునీరు, మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

# ఉప్పలమ్మ తల్లి పండుగలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలోని ఎస్పిటి మార్కెట్‌లో గల లైట్ మోటార్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉప్పలమ్మ తల్లి పండుగకి నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ హాజరై ఉప్పలమ్మ తల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పలమ్మ తల్లి ఆశీస్సులతో లైట్ మోటార్స్ డ్రైవర్లంతా క్షేమంగా ఉండాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, జంజిరాల వెంకన్న, గురీజ వెంకన్న, నాగేశ్వర్‌రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, లైట్ మోటార్స్ డ్రైవర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్య అందని ద్రాక్ష కాకూడదు: పల్‌రెడ్డి పౌండేషన్ చైర్మన్ శాంతిపాల్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 4:**


విద్య అందని ద్రాక్ష కాకూడదని పల్‌రెడ్డి పౌండేషన్ చైర్మన్ శాంతిపాల్‌రెడ్డి అన్నారు. అదివారం హాలియా రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరిగిన నెలవారి అభ్యాసికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా గడిచిన నెలలో జరిగిన ప్రగతిపై సమీక్షించారు. నిరంతరం ఉద్యోగ బాద్యతలు ఉన్నప్పటికీ పేదలకు ఎంతో కొంత సహాయం చేయాలనే ఉద్దేశంతో మూడు సంవత్సరాల కింద పౌండేషన్ స్థాపించినట్లు అమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు వారి యొక్క సబ్జె.క్టులలో పూర్తి స్థాయి ప్రావీణ్యతను పెంపొందించడానికి గణితం, అంగ్లం మాతృబాషపైకొత్త మెలుకువలను అభివృద్ధి చేయడానికి సాగర్ నియోజక వర్గంలో ఐదు మండలాలలోని దాదాపు అన్ని గ్రామాలలో అభ్యాసికులను నియమించి వారితో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాటు అరోగ్య శిబిరాలను నిర్వహించి పేదలకు మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫ్రొపెసర్ యాదగిరిరెడ్డి, డైరెక్టర్ పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, ఐదుమండలాల కోఅర్డినేటర్లు రమేష్‌రెడ్డి,




గుండెబోయిన అంజియాదవ్, మేదరి శేఖర్, షేక్ రిజ్వాన్‌బాబా, నర్సింహా, సునీత, అభ్యాసకులు వంగూరి శ్రీనివాస్, అనుముల నాగయ్య, సతీష్, మనీషా, అఖల వివిధ గ్రామాల కోఅర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన మహాత్మ జ్యోతిబాపూలే అతిథి ఉపాధ్యాయులు

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**



గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న అతిధి ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించడానికి కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి ఆదివారం వినతి పత్రం అందజేశారు. స్థానిక బిసి గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న అతిధి ఉపాధ్యాయులు కలిసి తాము దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేదని సెలవుల్లో తొలగించడం జరుగుతుందని దీంతోపాటు సెలవుల్లో వేతనం ఇవ్వలేదని తమకు ఉద్యోగ భద్రత కల్పించడానికి 12నెలల వేతనం అందజేస్తూ సిఆర్‌టిలుగా తీసుకోవడానికి కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శర్మ, సైదులు వీరాబాబు, అంజయ్య, బుజ్జిబాబు శ్రావణి, ధనలక్ష్మి, స్వాతి, నూర్జహాన్ తదితరులు ఉన్నారు.

# యాదవ సంఘాన్ని బలోపేతం చేయాలి

## యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లొడంగి గోవర్ధన్‌యాదవ్

**డిండి,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త**

యాదవ సంఘం బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీలు పనిచేయాలని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లొడంగి గోవర్ధన్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల ఏడుకొండలు పేర్కొన్నారు. ఆదివారం డిండి మండలకేంద్రంలో జరిగిన మండల యాదవ సంఘం సర్వసభ్య సమావేశం,నూతన కమిటీ ఎన్నికకు వారు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈసందర్భంగా వారి సమక్షంలో మండల యాదవ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ నూతన అధ్యక్షులుగా బద్దెల శ్రీనివాస్‌యాదవ్(గోనబోయినపల్లి), కార్యనిర్వాహక అధ్యక్షులుగా శీమర్ల అశోక్‌యాదవ్ (కామేపల్లి), ఉపాధ్యక్షులుగా చాట్ల గెల్వలయ్యయాదవ్ (కామేపల్లి), గోరెంట్ల సైదులుయాదవ్(సింగరాజుపల్లి), ప్రధాన కార్యదర్శిగా జక్కుల ఆంజనేయులు (తవక్లాపూర్), కార్యదర్శిగా దూదిమెంట్ల శామలయ్య యాదవ్ (వావిల్‌కోల్), బాతుక మహేష్‌యాదవ్(బ్రాహ్మణపల్లి), సహాయ





కార్యదర్శిగా టేకులపల్లి పెద్ద జంగయ్యయాదవ్(యర్రారం), వడ్లకొండ లింగమయ్యయాదవ్(టి.గౌరారం), కడారి సత్యనారాయణయాదవ్(కందుకూరు), గొడుగు శ్రీను, నక్క శ్రీను (చెరుకుపల్లి), కోశాధికారిగా డిండి మండలకేంద్రానికి చెందిన గొడుగు రాజుయాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా గౌరవాధ్యక్షులుగా జటమోని కృష్ణయ్య, బయ్య వెంకటయ్యలను ఎన్నుకున్నారు.

# క్రీడలు మానసిక, శారీరక ధృడత్వానికి దోహదపడతాయి

## -ప్రధమ,ద్వితీయ విజేతలకు 80 వేయిల బహుమతులు అందజేస్తున్న సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి

**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి04,ప్రభాతవార్త:**



క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహదపడుతాయని,విద్యార్థి దశ నుండే పిల్లలు చదువుతో పాటు ఆటల పోటీలలో కుడా రాణించాలని నల్లగొండ సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి అన్నారు,పిఏపల్లి మండలంలోని బాలాజీనగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్స వాలను సందర్భంగా ఆదివారం నాడు బాలాజీనగర్‌తండా గ్రామ పంచాయతీలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు, ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు,అంతే కాకుండా క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించడంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందడంతో పాటు వ్యక్తుల మద్య స్నేహపూర్వకమైన సంబంధాలు ఏర్పాడుతాయని అన్నారు,క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతోగానో దోహదపడుతాయని అన్నారు,యువత పోటీలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకొని స్నేహపూర్వకమైన సంబంధాలు పెంపొందించుకుని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన సూచించారు,గ్రామంలో పది రోజులపాటు ఉత్కంఠభరితంగా కొనసాగే ఈ పోటీలలో జిల్లా నుంచి 32 జట్లు ప్రాతినిధ్యం వహించనున్నాయి,పోటీలలో గెలుపొందిన ప్రథమ,ద్వితీయ విజేతలకు 80 వేయిల రూపాయల బహుమతులను పిఏపల్లి స్థానిక వాసి నల్లగొండ సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి అందజేయనున్నారు, ఈ కార్యక్రమంలో వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నిర్వహకులు శంకర్, కృష్ణ, క్రాంతి, సృకునాయక్, చందు, హతిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, వార్డు సభ్యులను సన్మానించారు. అనంతరం ఐదు సంవత్సరాలు చేసిన సేవలకు గాను గ్రామస్తులు అందరూ సర్పంచ్‌ను సన్మానించారు. కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల్లో గ్రామంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో తన సొంత నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, మాతమ్మ గుడిని, మల్లికార్జున స్వామి మండపాన్ని నిర్మిస్తామని అన్నారు. రాబోవు కాలంలో గ్రామానికి వివాహాది శుభకార్యాలకు కళ్యాణ మండపాన్ని నిర్మిస్తానని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో తాను చేసిన అభివృద్ధికి సహకరించిన వార్డు సభ్యులకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. అనంతరం గ్రామ మాజీ ఉపసర్పంచ్, గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామానికి కరోనా సమయంలో అనేక విధాలుగా సేవలందించిన మాజీ గ్రామ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి చేసిన సేవుల ఎల్లకాలం చిరస్మరణీయంగా ఉంటాయని, రాబోవు కాలంలో మరొక్కసారి ఆయనకు అవకాశం వస్తే కచ్చితంగా గెలిపిస్తామని గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, ఉపసర్పంచ్ దేశపాండ్య లక్ష్మి, వార్డు సభ్యులు జాగిలాపురం రాధమ్మ, గుంటి ఐలయ్య, తుపాకి బాలరాజ్, దాసరి సద్గురు, దండబోయిన బాల మల్లయ్య, దాసరి అచ్చమ్మ, మాదాపురం కృష్ణ, కోఆప్షన్ సభ్యులు జాగిలాపురం ఎట్టయ్య, కుంభం రాజమణి, దేశ పాండే భారతమ్మ, గ్రామస్తులు సతీష్, సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, శ్రీనాథ్, గణేష్, బలరాం, కిట్టయ్య, దేశ పాండే బాలయ్య, గురు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో ,బస్తీ చలో అభియాన్

**చండూరు,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:** భారతి చంద్ర గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమానికి బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం విచ్చేసి మాట్లాడారు. ఆయన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు,ఇన్చార్జ్‌లు, వార్డు కౌన్సిలర్లు కో కన్వీనర్‌లతోపాటు టౌన్ ప్రధాన కార్యదర్శి తడకమళ్ల శ్రీధర్, అభియాన్ కన్వీనర్ బోడా ఆంజనేయులు, కో కన్వీనర్ పందుల సత్యంగౌడ్, భూతరాజు శ్రీహరి, షేక్ రషీద్, పేర్ల గణేష్, బొబ్బలి శివ, దోటి శివ, తిరందాసు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కుకు ధరఖాస్తు చేసుకోండి

**మునగాల, ప్రభాతవార్త:**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల్లో అర్హులైన వారు గ్రాడ్యుయేట్ ఓట్ నమోదు చేసుకోవాల్సిందిగా తహసిల్దార్ అంజలి కోరారు. ఇంతకుముందు నమోదు చేసుకున్న వారు కూడా మరల పట్టాభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, నమోదు అర్హత మీరు 01.11.2020 కంటే ముందుగా పట్టాభద్రులై ఉండాలని, ఫారం 18 దరఖాస్తులో ఓటరు యొక్క వివరాలు(ఈపిక్ నెం.) ఆధార్ కార్డు, వివరాలు, డిగ్రీ లేక డిప్లమా సర్టిఫికేట్, మొబైల్ నెంబరు, ఈమెయిల్ ఐడి, ఒక పాస్ ఫోటో జతపరుస్తూ అట్టి దరఖాస్తును తహసిల్దార్ కార్యాలయంలో అప్పగించాల్సిందిగా కోరారు. లేదా ఆన్‌లైన్ నందు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని, చివరి తేదీ ఈనెల 6 కావున అందరూ సద్వినియోగం చేసుకోగరని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామశివారులో జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేతేపల్లి మండలం నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని అదే మార్గంలో హైద్రాబద్ వైపు వెళ్తున్న ఏపి 05 టిఎఫ్1591నెంబర్ గల డిసిఎం వాహనం వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింద. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న గూడపూరి ప్రశాంత్ (28) అనే యువకుడికి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు ప్రశాంత్ కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్ తెలిపారు.

# ఈనెల 11న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

## హిందూ బంధువులందరూ పాల్గొనాలి : దేవాలయ నిర్మాణ కమిటి

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణంలోని పాత బస్తి హనుమాన్ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 8 నుండి 11 వరకు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు బైరగోని రాజయ్య గౌడ్ తెలిపారు. 11వ తేదిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో నల్లగొండ పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో ఉన్న హిందూ బంధువులందరూ కార్యక్రమానికి విచ్చేసి విజయ వంతం చేయాలన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పాతబస్తి హనుమాన్ నగర్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ పట్టణం పాతబస్తీ హనుమాన్ నగర్‌లో 48 ఏళ్ళ క్రితం పొట్టిగుట్టగా ఉన్న ప్రాంతంలో హనుమాన్ దేవాలయం నిర్మించాలని అప్పట్లో ఎంతోమంది సంకల్పించారని, అందుకోసం వారు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం ఎకరం 24 గుంటల భూమిని మంజూరు చేయగా, మరోఒక ఎకరం 25 గంటల భూమిని ప్రైవేట్ వ్యక్తుల నుండి కొనుగోలు చేసి శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయం ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రేషన్ చేశామన్నారు. మొత్తం మూడెకరాల తొమ్మిది గుంట విస్తీర్ణంలో 12వేల చదరపు అడుగులతో ఆలయ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. గర్భగుడిలో 18 అడుగుల ఏకశిలా శ్రీ



అభయాంజనేయ స్వామి విగ్రహంతో దేవాలయ నిర్మాణ సాగుతోందని ఇది తెలంగాణలోనే మొట్టమొదటిదని దక్షిణ బారత దేశంలో చూస్తే రెండవదని తెలిపారు. ఆలయ నిర్మాణం మొత్తం స్తపతులు ముత్తుకుమార్, చందులాల్ ఆధ్వర్యంలో జరుగుతుందని వెల్లడించారు. తమిళనాడురాష్ట్రంలో మహాబలిపురంకు చెందిన శిల్పుల ఆధ్వర్యంలో హనుమాన్ ఏకశిలా విగ్రహం తయారుచేస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణ కమిటి కార్యదర్శి బండారు ప్రసాద్ మాట్లాడుతూ శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయ విగ్రహానికి గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి నల్లగొండ మున్సిపాలిటీ నిధులు మంజూరు చేసిందని, ఇందుకుసంబంధించిన పనులు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. భక్తుల సహాయసహకారాలతో 18 అడుగుల ఏకశిలా శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం సిద్ధమయిందని చెప్పారు. ఏప్రిల్ 7వ తేదినుండి 11వ తేది వరకు దేవులపల్లి నాగరాజుశర్మ ఆధ్వర్యంలో మద్దులూరి శ్రీనివాసకర్మ బృందం ఆధ్వర్యంలో దేవాలయంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి, హిందూ బంధువులందరూ ఈమహత్కార్యంలో భాగస్వాములు కావాలని కోరారు. నల్లగొండ పట్టణం పానగల్ రోడ్డు నుండి ఒక ఊరేగింపు, గొల్లగూడు ప్రాంతం నుండి ఒక ఊరేగింపు, దేవరకొండ రోడ్డు ప్రాంతంనుండి మరో ఊరేగింపు పెద్ద గడియారం చౌరస్తాకు చేరుకుంటాయని, అక్కడి నుండి హనుమాన్ విగ్రహాలతో కలిసిశోభయాత్ర పాతబస్తీ వరకు వైభవోపేతంగా జరుగుతుందని తెలిపారు. ఈనెల 11వ తేది అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కేంద్ర రోడ్డు, ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరి, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు,భవనాల సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఎస్పి చందనాదీప్తి, తదితరులు పాల్గొంటారని తెలిపారు. విలేకరుల సమావేశంలో శాశ్వత అధ్యక్షులు వేయనపల్లి లక్ష్మణరావు, బైరవని రాజయ్య, గౌరవ అధ్యక్షులు వీరెల్లిచంద్రశేఖర్, ఉపాధ్యక్షులు బండారు ప్రసాద్ కార్యదర్శి, గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య,కంది సూర్యానారాయణ, గౌరవ సలహాదారులు దాసోజు యాదగిరి, రేవల్లి కాశమ్మ, రావిరాల వెంకట్, బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, నన్నూరి రామిరెడ్డి, బొడ్డుపల్లి సతీష్, సిరుగూల్లా యాదగిరి, భాషాపాక హరికృష్ణ, దేవాలయ నిర్మాణ కమిటి సభ్యులు పాల్గొన్నారు.




# రజతోత్సవ సన్నాహక సమావేశం

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:



రజతోత్సవ సన్నాహక సమావేశంలో ఆదివారం పట్టణలోని రామగిరిలోని రామాలయంలో శ్రీవైష్ణవ సేవాసంఘం, తెలంగాణరాష్ట్ర సంఘం సమావేశం నిర్వ హించారు. అవార్డు గ్రహీత పురుషోత్తమాచారిని ఘనంగా సన్మానించారు. రజతోత్సవ సందర్భంగా నల్లగొండ జిల్లాలో సన్నాహక సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌టి చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేనాపతి మోహన్‌లు హాజరై వైష్ణవ బంధువులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైష్ణవ బంధువలకు ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తున్నారో భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. ఈసమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భాష్యం మదుమోహన్,సలహాదారులు బి.ఎన్.చారి, రత్నమాచార్యులు, నల్లగొండ జిల్లా శ్రీవైష్ణవ సంఘం నుండి కార్యదర్శి వేదాంతం శ్రీనివాసాచార్యులు, కోశాధికారి పి.భాస్కర్, యం. జనార్ధనా చార్యులు, వేదాంతం రామకృష్ణ, శరగోపలాచార్యులు, ఆలయ అర్చకులు సముద్రాల యాదగిరి ఆచార్యులు, కార్యక్రమనిర్వాహకులు కందాల కృష్ణమాచార్యులు, చండూరు వేణు, వైష్ణవ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగం ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:

బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్‌లో ఏకలవ్య స్కూల్ వద్ద నాగం ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని నాగం ఫౌండేషన్ చైర్మన్ బిజెపిజిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్‌రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా బిజెపి నాయకులు ఆగు రాజు మా నాగం ఫౌండేషన్ సౌజన్యంతో ఎంతో ప్రేమ ఆప్యాయతలతో వార్డులో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు. వార్డులోని ప్రజలకు డాక్టర్ సందీప్‌గౌడ్ డాక్టర్ స్వప్న, డాక్టర్ సంధ్య ఉచితంగా షుగర్, బిపి,థైరాయిడ్, బ్లెడ్ టెస్టులతో పాటు ఉచిత వైద్య పరీక్షలు జరిపి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులను,పండ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాగం హాస్పిటల్ మేనేజర్ మోహన్‌రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, బిజెపి నాయకులు, కాలనీ వాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు



బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో మెగా రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం గజమాలతో సత్కరించి కేక్‌కట్‌చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఫకీర్ మోహన్‌రెడ్డి, యాదగిరిచారి, మండలి వెంకన్న, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, గడ్డం మహేష్, పిన్నింటి నరేందర్‌రెడ్డి, కర్నాటి సురేష్, భవనం మధుసూదన్‌రెడ్డి,కొత్తపల్లి ప్రమోద్, భాస్కర్, బేవర్స్ నీరజ, హైమా సుధాకర్, మహేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నల్లగొండ పట్టణంలో మంత్రి పర్యటన

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

నల్గొండ పట్టణంలో వివిధ కార్యక్రమాల్లో రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొననున్నారు. ఉదయం 11.30 గంటలకు నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు మేకల అభినవ్ ఔట్‌డోర్ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల జిల్లాస్థాయి క్రీడా పోటీలను మంత్రి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1గంటకు ఆర్‌డిఓ కార్యాలయం,ప్రభుత్వ.మహిళా డిగ్రీ కళాశాల సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు కోమటి రెడ్డి ప్రతీక్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒకేషనల్ జూనియర్ కళాశాల,ఎన్.జి.కళాశాల సందర్శిస్తారు.మధ్యాహ్నం 3 గంటలకు హైద్రాబాద్ బయలు దేరి వెళతారు.

# నేడు దివ్యాంగుల దినోత్సవం

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

సోమవారము ఉదయం 9గంటలకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవమును, మేకల అభినవ్ స్టేడియం (అవుట్ డోర్ స్టేడియం),నల్లగొండ నందు జరుపుకోవడము జరుగునని జిల్లా సంక్షేమాధికారి కె.వి.కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనములు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవమును పురస్కరించుకొని దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటలపోటీలు గౌరవ మంత్రివర్యులు గారి చేతుల మీదుగా ప్రారంభించడము జరుగుతుందని, కావున నల్లగొండ జిల్లాలోని దివ్యాంగులందరు పాల్గొని ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము జయప్రదం చేయగలరని కోరారు.

# తాటి చెట్టుపైనుండి పడి గీత కార్మికుడు మృతి

ఆత్మకూరు,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎనుభాముల గ్రామానికి చెందిన పసునూరి వెంకన్న గురువారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీసి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుమారుడు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వై. సైదులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**శాలిగౌరారం ప్రభాతవార్త:** వ్యవసాయం బోరు వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఒక రైతు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శాలిగౌరారంలో ఆదివారం జరిగింది. ఇందుకు శాలిగౌరారం ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శాలిగౌరారం గ్రామానికి చెందిన రైతు జోగు మల్లయ్య(48) ఆదివారం రోజు మాదిరిగానే జాలోనిగూడెం శివారులోని పొలం వద్దకు వెళ్ళాడు. పొలంలో తిరిగి బోరు మోటార్ వద్దకు వెళ్ళాడు. విద్యుత్ మోటార్ నీరు పోయక పోవడం వల్ల అక్కడ ఉన్న సర్వీస్ వైర్‌ను పరిశీలిస్తుండగా తేలిన వైర్ రైతు మల్లయ్య చేతికి తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విగత జీవిగా పడి ఉన్న మృతుడు మల్లయ్యను గొర్రెల కాపరులు చూసి కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రమాదస్థలికి వెళ్ళి మల్లయ్య మృత దేహాన్ని చూసి బోరున విలపించారు. మృతుడు మల్లయ్యకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని కుమారుడు అరవిందు ఫిర్యాదు మేరకు ఎస్ఐ సతీష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు పేద రైతు అయినందున ప్రభుత్వం ఎక్స్‌గ్రేసియా చెల్లించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 6న ఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త

స్థానిక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో తలపెట్టిన వార్షిక ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆరవ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు 16వ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ తెలిపారు. యజ్ఞం క్రతువులో పాల్గొనేందుకు ఆసక్తిగల భక్తులు తనను సంప్రదించాలని ఆలయ పూజారి శ్రీనివాసశర్మ కోరారు.

# మృతుని కుటుంబానికి అంతటి పారిజాత నర్సింహ ఆర్థిక సాయం

**చిట్యాలరూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని పదో వార్డు సభ్యురాలు మేడి వరమ్మ మామ మేడి మల్లేష్ తండ్రి మేడి రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ్మాగౌడ్ దంపతులు రాములు నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం మృతుడి కుటుంబానికి రూ. 5వేల నగదును ఆర్థికసాయంగా ఆమె అంద జేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి చిరగోని శ్రీశైలం తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లయ్యా పాపయ్యా, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు మంకాల లింగయ్యా, నాయకులు కాటం సత్తయ్యా, గోలి మహేష్, దేశబోయిన మల్లేష్, శంకర్‌రెడ్డి, మేడి రాములు,



చెరుకునాగరాజు, చెరుకు నరేష్, వీరమల్ల మల్లేష్, మంకాల లింగస్వామి, మేడి రాజు, చిరగోని శ్రీను, దొండ యాదయ్యా, గుర్రం జంగయ్యా, వరికుప్పల ప్రదీప్, పల్లె యాదగిరి, బైకాని స్వామి తదితరులు ఉన్నారు.

# బుద్ధవనం సందర్శించిన ఫారెస్ట్ కన్జర్వేటర్

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్‌లోని బుద్దవనాన్ని ఆదివారము నాడు యాదాద్రి ఫారెస్ట్ సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ శివాని డోగ్రా కుటుంబ సమేతంగా సందర్శించారు. అంతకుముందు నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించిన తరువాత ఇటీవల నూతనముగా ప్రారంభించిన అటవీ సఫారీ వాహనంలో అర్బన్ పార్కును, నెల్లికల్, అటవీ వ్యూ పాయింట్‌ను సందర్శించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనంలోని బుద్దుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ద చరిత వనం సందర్శించారు. అనంతరం జాతకవనం, స్థూపవనం, ధ్యానవనం సందర్శించి మహాస్తూపంలోని అంతర్భాగంలో ఉన్న ధ్యాన మందిరాన్ని వీక్షించారు. మహాస్థూపం అంతర్భాగంలో ఇటీవల ఏర్పాటు చేసిన గౌతమ బుద్దని అతని అనుచరుల అవశేషాలను కలిగి ఉన్న పగోడాను సందర్శించడంలో ఆసక్తి కనబరిచారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్దవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు నాగార్జునసాగర్ ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని అటవీశాఖ అధికారులు బుద్దవనం సూపర్వైజర్ విష్ణు తదితరులు ఉన్నారు.

# బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తలు పనిచేయాలి

**కేతేపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**

భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తలు నిరంతరం పని చేయాలని బిజెపి ఎస్‌సి మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ కోరారు. ఆదివారం కేతేపల్లి మండల కేంద్రంలో జరిగిన బిజెపి మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5,6,7 తేదీలలో మూడు రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో కార్యకర్తలు గావు చెలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో 24 గంటల పాటు పర్యటన జరిపి గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలను కలసి కేంద్రంలో నరేంద్రమోడీ అమలు చేస్తున్న పథకాలు అవగాహన కల్పిస్తారు అని చెప్పారు తద్వారా రాబోయే రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత, జిల్లా కార్యవర్గ సభ్యులు కోరేళ్ళ వెంకటేశ్వర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పిట్టల



వెంకట్, మండల ఉపాధ్యక్షులు నాగయ్యా, యువమోర్చా మండల అధ్యక్షులు జటంగి సైదులు, మరియు మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు మల్లెబోయిన శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానది నీటిపై కేంద్ర పెత్తనం వద్దు

**చిట్యాల,ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**




కృష్ణానది నీటి పంపకాలపై కేంద్ర పెత్తనాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ శాఖ సమావేశం చిట్యాలలో ఎస్‌కె షరీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నీటి కేటాయింపులు పైన రాష్ట్ర విభజనలో పేర్కొన్న అంశాలను పరిష్కారం చేయకుండా కేంద్రం రాష్ట్రాల పైన కర్ర పెత్తనం చేయడానికి తన ఆదీనంలోకి తీసుకోవడం వల్ల తెలంగాణ ప్రజలకు తీవ్ర నష్టం జరగనుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు,కూలీ, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, బోలుగురు లింగయ్యా, దేశగాని బాలరాజు, మేకల బిక్షం, గడగంచి రామలింగయ్యా, దండిగా నరసింహ, గుండాల సత్తయ్యా, రావుల చిన్న వెంకన్న, సూరకంటి, బాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మేడి రాములు మృతికి కాంగ్రెస్ నాయకులు నివాళి

**చిట్యాలరూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మపాపయ్యా, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, సిఏసిఎస్ వైస్‌చైర్మన్ బొంతల అంజిరెడ్డి సీనియర్ నాయకులు కొంపల్లి వెంకట్‌రెడ్డి, మంకాల లింగయ్యా, టేకుల అంజిరెడ్డి, అంతటి సత్తయ్యా గౌడ్, ఏనుగు పద్మారెడ్డి, పగిళ్ళ యాదులు, ఏనుగు సుధాకర్‌రెడ్డి, నాతికాటమయ్యా, ముడుపు యాదిరెడ్డి, నాతి శ్రీను, పల్లె మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# నిత్య అన్నదాన సత్రం కార్యవర్గ సమావేశానికి మండల వాసులు

**నార్కట్‌పల్లి, ఫిర్బవరి 4 ప్రభాతవార్త**



అఖిల భారత శ్రీశైల కుమ్మర శాలివాహన నిత్య అన్నదాన సత్రం, శ్రీశైలం కార్యవర్గ సమావేశానికి మండలానికి చెందిన రాధారపు భిక్షపతి (ఉప కోశాధికారి), నిమ్మనగోటి వెంకన్న (కార్యనిర్వాహక కార్యదర్శి), మిడిదొడ్డి రాజు (కార్యవర్గ సభ్యులు), తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు రాధారపు యాదగిరి, మాసంపల్లి సైదులు, నానంచర్ల బాలరాజు తదితరులు హాజరయ్యారు.

# మృతురాలి కుటంబానికి పరామర్శ

## ...మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నూతనకల్,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



ఇమ్మారెడ్డి రాజబహదూర్‌రెడ్డి నాయనమ్మ ఇమ్మారెడ్డి చొక్కమ్మ మృతి చెందడంతో తెలంగాణ ఉధ్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ ఆదివారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు సోమేశ్వర్, నియోజకవర్గ నాయకులు గుగులోతు జయపాల్ నాయక్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి, తుంగతుర్తి మండల అధ్యక్షులు అంబటి రాములు, జాజిరెడ్డి గూడెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, వెంకన్న, ప్రసన్న కుమార్, చంద్రశేఖర్, నాగు, మహేందర్, నవీన్,సురేష్, వెంకటేష్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ యూత్ నూతన కమిటి ఎన్నిక

**నూతనకల్,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో భగత్ యూత్ నూతన కమిటిని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చూడి విజయ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గౌరవాధ్యక్షులుగా మారోజు సదానందచారి, మండలి సతీష్‌లు, ఉపాధ్యక్షులుగా కట్టపోలోజు సతీష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి మహేష్, సహాయ కార్యదర్శిగా తీపిరెడ్డి దిలీప్‌రెడ్డి,కోశాధికారిగా బాత్క మనోజ్, సాంస్కృతిక విభాగంగా కట్టపోలోజు వెంకటాచారి, క్రీడా విభాగంగా పబ్బతి సుమన్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా భగత్ యూనిన్ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి , గ్రామంలోని పేదలకు తమవంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తాచాటాలి

**-ముఖ్య కార్యకర్తల,ప్రజాప్రతినిధుల సమావేశాన్ని విజయవంతం చేయాలి**

**-మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

లోక్ సభ ఎన్నికల్లో బిఅర్ఎస్ సత్తా చాటాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అశాభావాన్ని వ్యక్తం చేశారు. అదివారం స్థానిక బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ పట్టణ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకం మొదలైందని, ప్రజలు రాష్టంలో తిరిగి బిఅర్ఎస్ నాయకులకు పట్టం కట్టనున్నారన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకపోయేందుకు చేపట్టాల్సి న విధానాలను చర్చించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మున్సి పల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు)కు సంతాప సూచకంగా మౌనం పాటించారు. ఈనెల 5న పట్టణంలోని టిఎన్అర్‌గార్డెన్స్ లో జరగనున్న మిర్యాలగూడ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల, ప్రజాప్రతినిధుల సమావేశాన్ని విజయవంతం చేయాలని భాస్కర్‌రావు కోరారు. ఈ అత్మీయ




సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిలు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాగార్జునాచారి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, టిఅర్ఎస్‌వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండి షోయబ్, మాజీ వైస్‌చైర్మన్ మగ్ధూంపాషా, బాసాని గిరి, మదార్‌బాబా, ఖాజామోహినోద్దీన్, పూనాటి లక్ష్మినారాయణ, సాధినేని శ్రీనివాస్‌రావు, వింజం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## కెవిపిఎస్ డైరీని అవిష్కరించిన ఎమ్మెల్యే

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*



చట్టంలోని పలు విషయాలు తెలిసే విధంగా డైరీని ముద్రించడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెవిపిఎస్ డైరీని రాష్ట్ర కమిటి సభ్యులు పరుశురాములుతో కలిసి అయన అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, కోడిరెక్క రాధిక, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్, ఎస్‌సి ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడ్గుల శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దైద దేవయ్య, బోలెంపల్లి రవి, ఎల్లయ్య, మట్టయ్య, అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలపై జరిగే దాడులను అరికట్టాలి

**-యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

విద్యార్థినిలపై జరిగే దాడులను అరికట్టాలని యుటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో డివిజన్‌స్థాయి బాలికల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధిగా నాగమణి హాజరై మాట్లాడుతూ దేశం, రాష్టంలో అన్ని రంగాల్లో ఎంతో కష్టపడుతున్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారన్నారు. మహిళా రక్షణ కోసం ఈనెల 10,11న నల్లగొండలో నిర్వహించనున్న బాలికల సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల యూనివర్సిటీల సబ్ కమిటిల నుండి సుమారు 300మంది ఈ సమ్మేళానికి హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్




సోషల్‌మీడియా కన్వీనర్ బక్క శ్రీనివాసచారి, మూడావత్ రవినాయక్, వైస్‌ఎంపిపి పాదూరి గోవర్ధన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర కమిటి సభ్యురాలు కావ్య, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, కుర్రా సైదానాయక్, సంపత్, న్యూమన్, మణి, ప్రసన్న, నాగపుష్పా, సాయి, బాలకృష్ణ, సౌజన్య, కల్పన, రాధిక, అంజలి, స్వాతి, కావ్య, మాధవిదేవి, రేణుకా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిరంతరంపాటుపడుతా

*ధీరావత్‌తండా(మిర్యాలగూడరూరల్), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*



గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి చేసేందుకు తనకు ఎలాంటి పదవులు లేకున్నా నిరంతరం గ్రామాభివృద్ధికి పాటుపడుతానని తాజా మాజీ సర్పంచ్ ధీరావత్ వెంకటరమణ అన్నారు. అదివారం శ్రీనివాస్‌నగర్ ఎంపిటిసి సుజాతబాలునాయక్ అధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకమండలి పదవీ కాలం పూర్తయిన సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పానుగోతు రంగమ్మ, వార్డు సభ్యులు లకావత్ రమేష్, ధీరావత్ సైదమ్మ, ధీరావత్ హరిలాల్, రమావత్ అరుణ, ధనావత్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

**గాయం ఉపేందర్‌రెడ్డి**

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

రాష్టంలో మార్పు కోరి ప్రజా అశీర్వాదంతో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తుందని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అన్నారు. అదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్యతో కలిసి విలేకర్లతో అయన మాట్లాడుతూ రైతుల పంట పొలలు సంరక్షణతో పాటు, తాగునీటి సమస్యను తీర్చేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) ప్రత్యేక చొరవతో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డల సహకారంతో మేజర్లకు సాగు నీటిని విడుదల చేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో అయకట్టు ప్రాంతంలోని భూగర్భ జలాల పరిరక్షణ, సాగు చేసిన పంటలు కాపాడేందుకు సాగర్ నీళ్లు విడుల చేసినందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి



కుందూరు జానారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రకటించిన అరు గ్యారెంటిల అమలును చిత్తశుద్ధితో నెరవేస్తుందన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడ ుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పయిడిమర్రి నర్సింహ్మారావు, మిర్యాలగూడ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, మెరుగు శ్రీనివాస్, ఎస్‌కె ఇమ్రాన్, విష్ణు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ సేవలు అద్భుతం

**- లయన్స్‌క్లబ్ సేవలపై పాటిహిల్ ప్రశంసలు**

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*



సమాజంలో అట్టడుగు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ చేపడుతున్న సేవలు అద్భుతమని లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షురాలు పాటిహిల్ ప్రశంసించారు. ఆదివారం హైద్రాబాద్‌లో జరిగిన లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షురాలు పాటిహిల్ వచ్చిన సందర్భంగా 320డి ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవలందించిన క్లబ్‌లకు ఇచ్చే గౌరవాన్ని నేరేడుచర్ల లయన్స్‌క్లబ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆపదలు, కష్టాల్లో ఉన్న పేదవర్గాల ప్రజల పట్లతమ ఉదారతను ప్రదర్శిస్తూ తమ వంతు సహాయం చేసే వ్యక్తులను గుర్తించి లయన్స్‌క్లబ్ వేదికగా వారిని మరింత ఉత్సాహంగా పేదలకు సహాయ సహకారాలు అందించే వారిని గుర్తించి వారిని అధికసంఖ్యలో నేరేడుచర్ల లయన్స్‌క్లబ్‌లో చేర్పిస్తూ నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ద్వారా సమాజానికి మెరుగైన సేవలందిస్తున్నందుకు లయన్స్‌క్లబ్‌ను అభినందించి సంబంధిత పిన్నును క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డికి బహుకరించారు. రాష్టస్థాయి లయన్స్‌క్లబ్ సదస్సులో నేరేడుచర్ల లయన్స్‌క్లబ్‌మాజీ అధ్యక్షులు బట్టు మధు, సుంకర క్రాంతికుమార్, ఎంజెఎఫ్ లయన్ కట్ట శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి జిలకర రామసా్వమిలకు లయన్ పిన్నులు బహుకరించారు.

# క్రీడాకారులు ప్రతిభకనబర్చి ఉన్నతస్థాయికి ఎదగాలి

**-మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ సతీష్**

*కిష్టాపురం(మిర్యాలగూడరూరల్’), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ గోపతి సతీష్ అన్నారు. అదివారం మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామపంచాయతీ పరిధిలోని అజ్మీరాతండాలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ వలసాని పద్మఅర్జున్‌యాదవ్, ఎంపిటిసి కట్టెబోయిన వెంక టరవ ణవెంకన్నయాదవ్‌తో కలిసి అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ సుమారు 25 టీమ్‌లు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని, గెలుపుపొందిన టీమ్‌లకు ప్రథమ-రూ. 20,116, ద్వితీయ-15,116, తృతీయ-10,116లతో పాటు మెమెంటోలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అజ్మీరా మమతభాషనాయక్, రాజబోయిన వెంకన్న, మంచాల సైదయ్య, సారెడ్డి రాంరెడ్డి, రాజబోయిన నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాణ్యతలేని డ్రైనేజి

..ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న రంగయ్యగూడెం గ్రామ ప్రజలు

..డ్రైనేజి నిర్మాణం ఆపివేసి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

పెన్‌పహాడ్,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాణ్యతలేని డ్రైనేజి నిర్మాణం చేపడుతున్నారని,ఈ నిర్మాణాన్ని సంబందిత అధికారులు నిలిపివేసి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మండ పరిధిలోని రంగయ్యగూడెంకు చెందిన గ్రామస్తులు కోరుతున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇరుగు లింగయ్య ఇంటివద్ద నుండి వాగు వరకు సుమారు 250 కిలోమీటర్ల మేర ఈజిఎస్ నిధుల నుండి 5లక్షల రూపాయలు కేటాయించి డ్రైనేజి నిర్మాణం నిబంధనలకు విరుద్దంగా కేవలం కంకర పౌడర్, సిమెంట్ కలిపి నాణ్యత లేకుండా కాంట్రాక్టర్ నిర్మాణం చేపట్టాడని ,ఏళ్లపాటు ఉండాల్సిన నిర్మాణాన్ని నాణ్యతలేకుండా చేపడుతున్నారని, అలాంటి నిర్మాణాలను ఆపి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు,సంబందిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డ్రేనేజి నిర్మాణం ఆపివేయాలి: ఇరుగు నాగయ్యగ్రామంలోని ఎస్సీ కాలనీలో చేపట్టిన డ్రైనేజి నిర్మాణం నాణ్యత లేకుండా కేవలం కంకర పొడి ,సిమెంటు కలిపి వేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలు ఉండాల్సిన ఈ నిర్మాణం నాణ్యతతో చేపట్టాలి.దీనిపై కలెక్టరుకు, సంబందిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగి ంది. ని ర్మాణాన్ని వెంటనే నిలిపివేసి కాంట్ర ాక్టర్‌పై చర్యలు తీసుక ోవాలి.ని ర్మాణాన్ని ఆపివేస్తాం: పిఆర్ ఏఈ గోపిదీనిపై పిఆర్ ఏఈ గోపి నాయక్‌ను వివరణ కోరగా, మండలంలోని రంగ య్య గూడెం ఎస్సీ కాలనీలో చేపట్టిన డ్రైనేజి నిర్మాణంలో నాణ్యతలేదని తన దృష్టికి రావడంతో నిర్మాణ పనులు ఆపివేయడం జరిగిందని పిఆర్ ఏఈ గోపి తెలిపారు.



## చికిత్స కోసం రూ. 2లక్షల అర్థిక సహాయం

నిడమనూరు, ఫిప్రబవరి 04, ప్రభాతవార్త:

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన నేలపట్ల ఏడుకొండల్‌కు నాయిబ్రాహ్మణ సేవా సంఘం, లిటిల్ సోల్జర్స్ అధ్వర్యంలో రూ. 2 లక్షల అర్థిక సహాయాన్ని అదివారం అయన కుటుంబ సభ్యులకు అందజేశారు. నిడమనూరు మండల కేంద్రానికి చెందిన అయన హాస్పటల్‌లో చికిత్స నిమిత్తం అర్థిక సహాయం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు మండల అధ్యక్షులు వెంపటి పుల్లయ్య, కార్యదర్శి అంజయ్య, వెంపటి శ్రీను, కార్యవర్గ సభ్యులు ప్రతాప్, సతీష్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, శేఖర్, కోటేశ్వర్లు, లక్ష్మణ్, కృష్ణ, నరసింహ్మా తదితరులు ఉన్నారు.



## పట్టభద్రులు తప్పకుండా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

రాజాపేట ప్రభాతవార్త:



ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటు హక్కు దరఖాస్తుల స్వీకరణ రేపు ఫిబ్రవరి 6వ తేదీన ముగియనుందని, అర్హులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన రాజాపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజాపేట మండలంలోని పట్టభద్రులు ఎవరైతే 2020 నవంబర్ 1 నాటిఇకి డిగ్రీ పూర్తి చేసిన వారు త్వరగా తమకు అందుబాటులో ఉన్న ఆన్లైన్ సెంటర్‌లో లేదా మొబైల్ ద్వారా ఎమ్మెల్సీ ఓటుకు దరఖాసుతన చేసుకోగలరని కోరారు. అంతేకాకుండా తంలో ఓటు వేసిన వారు కూడా తప్పకుండా మళ్లీ ఓటర్ నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని, కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు కూడా ఓటరు నమోదు చేయించుకోవాలని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న బీఆర్ఎస్ యువజన నాయకులు, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగాహన నిర్వహించి ఓటు నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల బీఆర్ఎస్ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన నాయకులు కటకం స్వామి, మోత్కుపల్లి నవీన్, రెడ్డబోయిన రాజు, మండల బీఆర్ఎస్ యువజన నాయకులు మంత్రాల సుమన్, దేవనపల్లి గణేష్, చిగుళ్ల గణేష్, తుమ్మ ప్రశాంత్, కలకుంట్ల క్రాంతి, కలకుంట్ల భాను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సత్యనారాయణ స్వామి వ్రత పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం సత్యనారాయణ స్వామి వ్రత పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వ్రత పూజలను నిర్వహించారు. ఆలయం మర్యాదలతో సత్కారం చేశారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఎంపీపీ బాలమణి యాదగిరి డాక్టర్ జ్ఞానేందర్, సోమయ్య, ు జగదాంబ, స్వప్న, రితిక, ప్రణవి తదితరులు పాల్గొన్నారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వ్రత పూజలు జరుపుకున్న అభినవగిరి కృష్ణవేణి పుణ్య దంపతులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-2009లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని హైమావతి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ పలకరింపులు, అలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అంజయ్య, రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, బ్రహ్మాచారి, నరేందర్, ఐలయ్య, వెంకట్ రెడ్డి, రమేష్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. 130 మంది పూర్వ విద్యార్థులు ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొర్న నరేష్, గోపాల్దాస్ స్వామి, మరాఠి నవీన్, మోకాళ్ళ వెంకటేష్, జక్కుల ఆదినారాయణ, ఎనగందుల అనిల్, పందుల నరేష్, పద్మ, సుమలత, స్వర్ణలత, సౌజన్య, సరిత, లక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో జాలను గుర్తింపు తెచ్చిన మధుసూదన రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



పదవి విరమణ చేసిన గ్రామపంచాయతీ పాలకమండలిని ఆదివారం జాల గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు సబ్బండ జాతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాన్ని సర్పంచ్ మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో జిల్లా, రాష్ట్ర స్థాయికి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. సర్పంచ్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా గ్రామ పెద్దలంతా కలిసి తనకు అవకాశం ఇచ్చి ఇంత గొప్ప అవకాశం కల్పించినందుకు ప్రజలకు అందుబాటులో ఉంచినందుకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వార్డు సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, ఉంద్రా సింగ్, వెంకటయ్య, సుశీల, బాలా చారి, ఆంజనేయులు, వివిధ పార్టీ అధ్యక్షులు కొన్యాల నరసింహారెడ్డి, కొల్లూరి శ్రావణన, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, రమేష్, చెవిటి జాన్ తదితరులు పాల్గొని, అభినందించారు.

# సూర్యాపేట వార్త

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మహిళ మృతి

పెన్‌పహాడ్,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మహిళ మృతి చెందిన ఘటన మండల పరి ధిలోని సింగారెడ్డిపాలెం గ్రా మంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది.ఆదివారం ఎఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వీరబోయిన ధనమ్మ(29) తన ఇంట్లో దండెం తీగపై ఆరవేసిన బట్టలు తీస్తుండగా, తీగకు విద్యుత్ సరఫరా కావడంతో చేతికి షార్ట్ సర్క్యూట్ జరిగి ధనమ్మ అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త గంగయ్య గొర్రెలను మేపే క్రమంలో ఊరు విడిచి ఇతర ప్రాంతాల్లోకి వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ విషాదం చోటు చేసుకుంది.మృతురాలికి భర్త,ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వీరు అనాథలుగా మారడంతో అప్పటివరకు పిల్లలతో గడిపిన ధనమ్మ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.పిల్లల రోధన గ్రామస్తులను కంటత డిపెట్టించ ాయి.మృతురాలి భర్త గంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై వెంకటరత్నం తెలిపారు.

## మామిడి లక్ష్మమ్మ మృతిపట్ల సంతాపం

పెన్‌పహాడ్,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనతారం గ్రామానికి చెందిన నవ తెలంగాణ సికింద్రాబాద్ యాడ్స్ ఇన్చార్జ్ మామిడి శ్రీనివాస్ తల్లి మామిడి లక్ష్మమ్మ శనివారం మద్యాహ్నం అనారోగ్యంతో మృతిచెందగా, ఆదివారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ఆమె భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపినవారిలో వివిద పార్టీల నాయకులు మామిడి పరంధాములు, మామిడి వెంకటయ్య, మామిడి శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రగతి వార్షికోత్సవాలు

మోతె,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యానిలయంలో ఆదివారం ఘనంగా ప్రగతి వార్షికోత్సవాలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ జానిమియా జన్మదినంను పురస్కరించుకుని ప్రతి ఏటా పాఠశాలలో ఘనంగా ప్రగతి వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల డీన్ మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. గత 31 సంవత్సరాలలో పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరారని, ఆజాద్ కోచింగ్ ద్వారా ప్రతి సంవత్సరం గురుకుల,ఏకలవ్య, నవోదయలో 200మందికి పైగా విద్యార్థులు సీట్లు సంపాదిస్తున్నారని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, ఎంఈవో గోపాల్‌రావు, సర్పంచ్ యల్లయ్య, డైరెక్టర్ సయ్యద్‌మియా,పేరెంట్స్ మెంబర్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖానాలు...!

..ఆరు నెలల కింద పూర్తయినా జాప్యం ఎందుకో...!

..కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా... ప్రభుత్వ సంబందిత అధికారుల వైఫల్యమా..?



**పెన్‌పహాడ్, 4ఫిబ్రవరి, ప్రభాతవార్త:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధానమైన ఉప కేంద్రాలు వివిద గ్రామాల్లో 10 కోనసాగుతున్నాయి. వీటిల్లో కొన్ని అద్దె భవనాలలో ,కొన్ని నూతన భవనాల్లో అక్కడ సిబ్బంది వైద్య సేవలు అందిస్తుండగా, గత ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు పల్లె దవాఖానాల పేరుతో గత రెండు సంవత్సరాల క్రితం మండలంలోని చీదెళ్ల , గాజుల మల్కాపురం, చెట్ల ముకుందాపురం గ్రామాలలో ఎస్‌హెచ్ఎండిసి(ఎన్‌హెచ్ఎం) నిధులనుండి ఒక్కొక్క భవనానికి సుమారు 16లక్షల 50వేల నిధులు కేటాయించి నూతన భవనాల నిర్మాణం చేపట్టింది. ఈ భవన నిర్మాణాలు ఆరు నెలల క్రితం పూర్తయినప్పటికీ వాటిని ప్రారంభించకుండా, వాటి ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించకుండా సంబందిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ సంస్థలనుండి ప్రజాధనాన్ని వెచ్చించి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చేపట్టిన భవనాల నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభించకపోవడంలో ఆంతర్యం ఏమిటోనని గ్రామాల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఏ చిన్న వ్యాధి సోకినా మండల కేంద్రానికి, జిల్లాలకు సంబందించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా ఆసుపత్రికి వెళ్లవలసి వస్తుందని, అదే గ్రామాలలో పూర్తయిన పల్లె దవఖానాలను ప్రారంభిస్తే ఇప్పటికే పల్లె దవఖానాలకు ఎంఎల్‌హెచ్‌పిలను కేటాయించినందుకు తమకు మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. ఆరునెలల క్రితం పూర్తయిన పల్లె దవఖానాలు ప్రారంభించకపోవడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, ప్రభుత్వ వైఫల్యమా అర్థంకాక గ్రామాల ప్రజలు విస్తుపోతున్నారు. ఇదిలా ఉంటే కొన్ని గ్రామాలలో పల్లె దవఖానాల భవన నిర్మాణాలు పురోగతిలో ఉండగా, కొన్ని గ్రామాలలో స్థలం లేకపోవడంతో అప్పటి ప్రభుత్వం పల్లె దవఖానాల నిర్మాణానికి ఒక్కొక్క పల్లె దవఖానాకు 20లక్షల చొప్పున నిధులు కేటాయించినప్పటికీ భవన నిర్మాణం చేపట్టకపోవడం గమనార్హం. పూర్తయిన పల్లె దవఖానాలను సంబందిత అధికారులు వెంటనే ప్రారంభించి ప్రజలకు అందించే వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్య లక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులుశాస్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ చొరవతో..మేజర్లకు నీటి విడుదల..రైతుల్లో ఆనందం





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** రానున్న వేసవి దాహార్తిని తలచుకొని ఆందోళన చెందుతున్న సమయంలో..ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా తానున్నానంటూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) చొరవ చూపి సమస్యను నేరుగా మంత్రులకు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోవడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పరిధిలోని పలు మేజర్లకు అదివారం నీటిని విడుదల చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు, రైతులు ఎమ్మెల్యేను మూడు రోజుల క్రితం కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే తాగునీటి అవసరాలకు తగిన నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రెండు రోజుల క్రితం కలిసి కోరారు. స్పందించిన సిఎం నీటి విడుదలకు హామీ ఇచ్చారు. మరో వైపు ఎమ్మెల్యే స్వయంగా రంగంలోకి దిగి నీటిపారుదలశాఖ మంత్రి, ఎన్ఎస్‌పి అధికారులపై ఒత్తిడి తెచ్చి నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరడంతో అధికారులు వెంటనే నీటిని విడుదల చేశారు. దీంతో సాగునీటి సమస్య తీరుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నీటి సమస్య తీర్చేందుకు ఎమ్మెల్యే చూపిన చొరవపై నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి.

# నల్లగొండలో సందడి చేసిన మెకానిక్ సినిమా హీరో మణిసాయి తేజ



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలో మణి శేఖర్‌రెడ్డి దర్శకత్వంలో వచ్చిన మెకానిక్ సినిమా హీరో మణిసాయి తేజ ఆదివారం సందడి చేశారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన మణిసాయితేజ హీరోగా నటించిన మెకానిక్ సినిమా నల్లగొండ పట్టణంలోని తిరుమల టాకీస్‌లో సినిమా ప్రదర్శించిన నేపథ్యంలో ఆదివారం తిరుమల టాకీస్‌లో అభిమానులు, అమ్మనబోలు గ్రామ ప్రజలు, బంధువులు సమక్షంలో సినిమా థియేటర్‌లో కూర్చొని మెకానిక్ సినిమా తిలకించారు. ఈ సందర్భంగా హీరో మణిసాయితేజ మాట్లాడుతూ మెకానిక్ సినిమా మంచి కమర్షియల్, కామెడి, యాక్షన్, ఎమోషన్ కలగలిపిన సినిమా అని తెలిపారు. ఈకార్యక్రమంలో మహ్మాద్ రషీద్, అమ్మనబోలు గ్రామ ప్రజలు గణేష్, సతీష్, సాయి, మధు, ఫైసల్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

**త్రిపురారం, 4ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ రివర్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తుందని , అందులో భాగంగానే ఆరోగ్యశ్రీని 10లక్షలకు పెంచిందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సింగం రాములు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిటిసి అంబటి రాము, బ్లాక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ,ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అంబట సోమయ్య, రివర్ హాస్పిటల్ నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.



# ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన అనూష

...రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి



**ఆత్మకూరు, 4 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించింది ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మేడి అనూష. మేడి నాగయ్య, అలివేలు దంపతుల మొదటి సంతానమైన అనూష రాష్ట్ర స్థాయిలో జరిగిన 100మీటర్ల పరుగు పందెంలో పాల్గొని ద్వితీయ బహుమతి గెలుచుకున్నది. నిబద్ధతతో సాధన చేస్తే సాధించలేనిది ఏమి ఉండదని నిరూపించింది ఈ చిన్నారి. ఈ విషయాన్ని తెలుసుకున్న అదే మండల కేంద్ర నివాసి ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు, లైన్స్ క్లబ్ ఆఫ్ స్పందన సూర్యాపేట అధ్యక్షులు తంగెళ్ల లక్ష్మికాంత్ రెడ్డి తన శిష్యుడైన అమెరికాలో ఉంటున్న బుజునూరు శివ దృష్టికి తేవడం జరిగింది. వెంటనే స్పందించిన ఆయన ఆత్మకూరుకు వచ్చి అనూషకు 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిదండా ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో ఉన్న ఎస్‌సి హాస్టల్ విద్యార్థులకు , మోడల్ స్కూల్ విద్యార్థినిలకు పండ్లను పంపిణి చేశారు. అనూషకు పరుగుపందానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనూష జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుజునూరు శివకృష్ణ, తంగెళ్ల లక్ష్మికాంత్‌రెడ్డిలతోపాటు ఎస్‌కె అబ్దుల్లా, వి.సత్యనారాయణరావు, ఎన్ .భిక్షారెడ్డి, నగిరే పర్వతాలు, గునిగంటి భిక్షం, మేడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సీవోఈ సెట్

-ఆర్సీవో అరుణకుమారి



**నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సీవోఈ సెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 2024 -2025 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ, ఎంఈసీ గురుకులలో ప్రవేశానికి గాను ఈ పరీక్షను నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష జరిగింది. 500ల మంది విద్యార్థులకు గాను 482 మంది విద్యార్థులు హాజరయ్యారు. 18 మంది గైర్హాజరయ్యినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి తెలిపారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించామని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లా సమన్వయ అధికారిణి (ఆర్సీవో) హెచ్.అరుణకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ పీ.సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తుల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

## -పి.వి.శ్యామ్‌సుందర్ రావు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

సమాజంలో అణగారిన వర్గాలు, కుల వృత్తుల అభివృద్ధి కేవలం మోడీ ప్రభుత్వంతోనే సాధ్యమని బీజేపీ భువనగిరి పార్లమెంటు కంటెస్టేడ్ ఎంపీ పి.వి.శ్యామ్ సుందర్ రావు అన్నారు. ఆదివారం పోచంపల్లి మండల కేంద్రం రజక వాడకలో జరిగిన రజక వృత్తిదారుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని రజకులు వృత్తిని ఇండస్ట్రీగా తీర్చిదిద్ది తద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలు పొందాలని వారు ఆకాంక్షించారు. పోచంపల్లి మండల కేంద్రంలో నిర్మించనున్న రజక సంఘ భవన నిర్మాణానికి తన వంతు సహాయాన్ని అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం,




పోతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగరావు, యెన్నం శివకుమార్, చిక్క కృష్ణ, చింతల రామకృష్ణ, కొంతం శంకర్, నోముల గణేష్, పిట్టల అశోక్, కొండెం ఉపేందర్, దోర్నాల సత్యం, మేకల చొక్కరెడ్డి, బందిరాల సుశీల, రచ్చ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నూతన కురుమ సంఘం అధ్యక్షులుగా ఎగిడి శ్రీశైలం

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు నూతన కురుమ సంఘం అధ్యక్ష ఎన్నికలు ఆదివారం స్థానిక బీరప్ప గుడి ఆవరణంలో కురుమ కులస్తుల సమక్షంలో ఎన్నికల్లో 400 మంది సభ్యులు కాను 260 సభ్యులు ఎన్నికకు హాజరు కాఆ, ఎగ్గిడి శ్రీశైలం, 160, చిన్నం యాదగిరి 100 ఓట్లు పడగా, రెండవాసరి అనుభవం గల వ్యక్తికి ఎగ్గిడి శ్రీశైలంకు కురుమ కులస్తులు మొగ్గుచూపడంతో చిన్నం యాదగిరిపై 60 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు కురుమ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎగ్గిడి ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు చిన్ని ఆనంద్ ప్రధానకార్యదర్శి పత్తి వెంకటేష్, సహాయ కార్యదర్శిలుగా బోడ మహేష్, దయ్యాల సంపత్, కోశాధికారిగా కొన్నే మల్లేష్‌ను తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి



ఆలరాజు, మహేష్, రవి, గౌర బాబు, బండి నాగయ్య, మల్లెల శ్రీకాంత్, ఎగ్గిడి సిద్ధులు, జుకంటి ఉప్పల్య, కంతుల వెంకటేష్, ఎగ్గిడి శ్రీనివాస్, కమ్మంపల్లి శ్రీరాములు, వట్టిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో కళాకారుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

కళామతల్లి ముద్దుబిడ్డలు కళని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలు కళతప్పి పోకూడదని భావించి, అందరూ ఒకథాటి పైకి వచ్చి వివిధ మండలాల నుండి జిల్లాలో ఆర్టిస్ట్ అసోసియేషన్‌గా ఏర్పడి, ప్రభుత్వ గుర్తంపుని పొంది శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము ప్రకాష్ అధ్యక్షతన, లక్కీ ఫంక్షన్ హాల్ యాదాద్రిలో కళాకారుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని, అందులోని సభ్యులందరికీ గుర్తింపు కార్డులు, జ్ఞాపికలు, 50 సంవత్సరాలు వయస్సు కలిగిన, సీనియర్ ఆర్టిస్టులకు ఘన సత్కారం, రాష్ట్ర కమిటీ నుండి వచ్చిన సీనియర్‌లను ఘనంగా సన్మానించి గౌరవించడం, మరీ ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ మందిని ఆర్టిస్టులుగా తీర్చిదిద్దిన మామిడాల కిష్టన్నకి ఈ కార్యక్రమంలో సముచిత స్థాణం కల్పించి భవిష్యత్ కార్యచరణ, కమిటీకి దశ, దిశా నిర్దేశం చేస్తూ తమ యొక్క సలహాలు, సూచనలు ఈ కార్యక్రమానికి ముందుండి నడిపించడానికి సహకరించిన సహచర కార్యవర్గానికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ, ఈ ఐక్యతను ఇలాగే కొనసాగిస్తూ ముందుకెళ్లాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూపీఏఏ రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీరామ్, మన్నే రాము, సత్యం, జిల్లా కమిటీ నుండి ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీనారాయణ, కోశాధికారి జె.జహంగీర్, అధికార ప్రతినిధి పి.ఆంజనేయులు, ముఖ్య సలహాదారులు టి.వీరాచారి, ఎం.ఐలయ్య, కెఎస్ఎన్ చారి, బి.లక్ష్మణ్, టి.గణేష్, ఎన్.పెద్దిరాజు, తదితర మండలాల నుండి వచ్చిన సీనియర్ ఆర్టిస్టులు, జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు.

## పద్మశాలి చేయూత ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పురపాలక సంఘంలో 8వ వార్డు భరత్‌నగర్‌కు చెందిన గుజ్జ యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆలేరు పద్మశాలి చేయూత సంఘం ఆధ్వరనంయలో కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కుటుంబంను పద్మశాలికి చేయూత సభ్యులు డాక్టర్ మురహరి, శ్రావణ్ కుమార్, శివకుమార్, డాక్టర్ వెంకటేష్, రమేష్, వెంకటేష్, బాలరాజు, సోమరాజు, ఎలగందుల యాదవ్, బాలరాజు, భరత్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన గొంగిడి సునీత

గుండాల ప్రభాతవార్త:



సీతారాంపురం గ్రామ మాజీ సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి, ప్రముఖ విలేకరి మలిపెద్ది ప్రభాకర్ రెడ్డిలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రభాకర్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వారి కుటుంబాన్ని సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. వారి వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, నాయకులు సుధగాని హరిశంకర్ గౌడ్, రమేష్, చలపతిరావు, మొగులాల్, కాశయ్య, కూరెళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా సందే యేసు

చింతపల్లి, ప్రభాతవార్త :



చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశాన్ని జిల్లా, రాష్ట్ర నాయకుల సమక్షంలో ఆదివారం నిర్వహించారు. ఈ కమిటీ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా సందే యేసు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యేసు మాట్లాడుతూ .. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణను సాధించుకోవడంతో పాటు సామాజిక న్యాయమే జెండాగా జాతీలో రాజకీయ చైతన్యాన్ని నింపి పోరాటాన్ని ఉధృతం చేయాలని అన్నారు. పోరాట వీరులుగా గుర్తింపు పొందిన మాదిగ బిడ్డలు రాజకీయ చైతన్యాన్ని నింపుకుని మహనీయులు కలలుగన్న మహాజన రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం, అంకురి నాగరాజు, కుర్మేటి రాజు, దేవరకొండ ఇంచార్జ్ పోతెం సహదేవ్, మాసని పెద్దయ్య, ఆరెకంటి యాదయ్య, నల్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా ఎర్ర కిరణ్, కొడుదుటి లక్ష్మణ్, మస్కు శ్రీను, కార్యదర్శిగా ఆరెకంటి భార్గవ్, ఎర్పుల డావలయ్య, ప్రచార కార్యదర్శిగా ఆలంపల్లి వెంకటయ్య, గార్లపాటి మల్లయ్య, గ్యార ఓంకార్, సహాయదర్శిగా వింజమూరు మల్లేష్, ఆదిమల్ల శేఖర్, సందే నాగేష్, కోశాధికారిగా కొడిదూటి శంకర్, ఏర్పుల రాజు, వూరే భాస్కర్, చింతపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటాం

ఆలేరు ప్రభాతవార్త:



ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని మంతపురి గ్రామ శాఖ అధ్యక్షులు చందు, ప్రధాన కార్యదర్శి పెరపు స్వామి అన్నారు. ఆదివారం ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్యార శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.11వేలు ఆర్థిక సాయం, బియ్యం, 15 కిలోల వంట నూనె మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతురి స్వామి, పెరపు సిద్ధులు, కోరుటూరి రాములు, పసుల సంతోష్ రెడ్డి, పల్లె ప్రవీణ్, శ్రీధర్, ఐలి సంతోష్, మరగని మధు, దాసి స్వామి, కోరుటూరి కరుణాకర్, సతీష్, పల్లె మధు, ఎల్లూరి ప్రవీణ్, శేఖర్, చరణ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు

## మైసగంగి ఆలయాన్ని దర్శించుకున్న రాజాపేట ఆర్యవైశ్యులు

రాజాపేట ప్రభాతవార్త:



మైసగంటి ఆలయాన్ని రాజాపేట ఆర్యవైశ్యులు మాజీ ఉపసర్పంచ్, రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజగం రాజేశ్వర్, బుడమ సత్య నారాయణ, నంగునూరు రాజు, బెజగం శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, పెద్ది సంతోష్ కుమార్, నాల్ల శేఖర్, బెజుగం నాగభ ూషణం, గంగిశెట్టి రాజు, ఉప్పల శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో స్నేహలత ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించి, తీర్థప్రసాదాలను అందజేశారు. అర్చకులు ఆశీర్వచనం చేసి సత్కరించారు..




# దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి

## - సిపిఐ ధనుంజయనాయుడు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

బిజెపి కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఫి బ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, తెలంగాణ వ్య.కా .సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి ధూళిపాల ధన ంజయ ంనాయుడు కోరారు. ఆదివారం ఆయన నేరేడుచర్ల ముని ్సపల్ పరిధిలోని నర్సయ్య గూడెం గ్రామంలో సిపిఐ పార్టీ ప్రజాసంఘాల బాధ్యులతో కలిసి సమ్మె విజయవంతం కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను అణిచివేసి అదానీ, అంబానీలాంటి బడా బాబులకు ప్రయోజనం చేకూరుస్తున్నారని, కనీసవేతనం రూ.26 వేలు ఇచ్చుటకు ఇష్టపడటంలేదని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలైనా రైతాంగ, కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేకపోయారన్నారు. నిరుద్యోగం పెరుగుదల, పేదరికం,ఆకలి మొదలైన కీలక అంశాలనుండి ప్రజల దృష్టి మరల్చడానికి



చూస్తున్నారని ఈ పరిస్థితుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధా నాలకు మతతత్వ ధోరణులకు నిరసనగా భారత్ బంద్‌లో యావత్ కార్మిక కర్షక, నిరుద్యోగ యువతీ యువకులు, సంఘటిత, అసంఘటితరంగంలో పని చేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయ న కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐకార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, కొమ్మరాజు వెంకట్, సిపిఐ నాయకుడు కొండ అంజయ్య, జి.సైదయ్య, లక్ష్మణ్‌సింగ్ పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాల్టీ హస్తగతం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఈనెల 12న నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారధి ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఏర్పాటైన నేరేడుచర్ల మున్సిపాల్టీలో 15 మంది కౌన్సిలర్లకుగాను 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి కౌన్సిలర్ పదవికి, వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయగా 14 మంది కౌన్సిలర్లు గత డిసెంబర్ 13న మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కుదరఖాస్తు చేసు కోగా కలెక్టర్ జనవరి 11న అవిశ్వాస సమావేశం హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేయగా జయబాబు కోర్టును ఆశ్రయించడంతో సమావేశం నిర్వహించలేకపోయారు. తిరిగి కౌన్సిలర్లు మరోసారి జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా జనవరి 23న అవిశ్వాస సమావేశం ఏర్పాటు చే యాలని ఉత్తర్వులు జారీచేయగా హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయడంతో 14మంది




కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా ఓ టు వేయడంతో చైర్మన్ జయబాబు పదవిని కోల్పోయారు. దీంతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక నిర్వహించాల్సి ఉండటంతో ఈనెల 12న స్థా నిక మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ కమీషనర్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక కానందున మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనున్న

# బెట్టెతండా లిఫ్ట్‌కు రూ.33.83 కోట్లు విడుదల

## మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం- 2040 ఎకరాలకు సాగునీరు

## - గిరిజన తండలో అంబరాన్నంటిన సంబరాలు-

## మంత్రి వాగ్దానం చేస్తే నెరవేరినట్లే

పాలకీడు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇస్తే నెరవేస్తారు అనడానికి నిదర్శనం గిరిజన గ్రామాల రైతుల చిరకాలచిరకాలవాంచ నెరవేర్చి అభయహస్తం అందించి 2040 ఎకరాల బీలాండ్ భూములకు సాగునీరందించేందుకు బెట్టెతండా లిఫ్ట్ నిర్మాణానికి రూ.33.83 కోట్లు నిధులు మంజూరి చేయించారు. అంతేగాకుండా ఈ ప్రాంతాల అభివృద్ధికి మరిన్ని వరాల జల్లులు కురిపించారు. పాలకవీడు మండలంలోని బెట్టెతండ, సజ్జాపురం, పాడియాతండా ప్రాంతాల్లోని గిరిజన రైతుల భూములు సస్యశ్యామలం కానున్నాయి. నాగార్జునసాగర్ ఎడమకాలువ ప రిధిలోని ఆర్-12 పై నర్‌కాలవద్వారా సాగునీరు అం దు తున్నప్పటికీ బీలా ండ్ భూములు కావడంతో సాగునీరు సరిగా సరఫరాకాక పంటలు ఎండిపోత ున్నాయి. ఈ పరిస్థితిని అధిగమిం చేందుకు ఈ గ్రామాల తలాపునే ఉన్న మూసీ న దిపై లిఫ్ట్ నిరి ్మంచి సాగునీరందించాలని పాలకవీడు జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌నాయక్ ఎన్నో ఏళ్ల ుగా చేస్తున్న ప్రయత్నం ఫలించింది. ఆదివారం బెట ్టతండా గ్రామంలో గిరిజన రైతుల ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మో తీలాల్‌నాయక్ నేతృత్వంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాల ాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి బుజ్జి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ చెప్పింది చేస్తాడని, చేసేదే చెపుతాడని గిరిజనప్రాంత ప్రజల సంక్షేమం కొరకు మంత్రి ఉత్తమ్ చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఇటీవల శాసనసభకు జరిగిన ఎన్నికలలో మ ంత్రి ఉత్తమ్ దృష్టికి సమస్య తీవ్రతను తీసుకెళ్లగా తక్షణమే హామీ ఇచ్చారు. ఈ మేరకు లిఫ్ట్ నిర్మాణానికి ఇటీవల ఉన్నతాధికారులచే ప్రతిపాదనలు తయారు చేయ ించి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలి పారు. ఈ లిఫ్ట్‌తోపాటు నీటి నిల్వకొరకు చెక్‌డా ్యంలు నిర్మించాలని గత ప్రభుత ్వహయాంలో రూ.3.50 కోట్లతో బెట్టెతండా, శూన్యపాడ్ రహదారి నిర్మాణం ప్రతిపాదనలకే పరిమిత ం అయిందని బిటి రోడ్డు నిరి ్మంచాలని కోరిన వెంటనే ప్రతిపాదనలు తయారు చేసిపంపాలని అధికారులను ఆదేశించారని త్వ రలో నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇదేవిధంగా మూసీఒడ్డుసింగారం, ఎల్లాపురం గ్రామాలలో సాగు నీటి లభ్యత కొరకు



లిఫ్ట్‌లు మంజూరి చేయాలని మం త్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాల కు హాజరైన మంత్రి కృష్ణ పరివాహక గ్రామాలన్నీ మంచినీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణ పరిష్కారంగా కృష్ణా నదినుండి జాన్‌పహాడ్ వరకుపైప్‌లైన్ ద్వారా నీటిని రప్పించి ఫిల్టర్ చేసి మహంకాళిగూడెం, జాన్‌పహాడ్ దర్గా, కలె ్మట తండా, శూన్యపహాడ్, కొత ్తతండా చెరువుతండా, కోమటికుంట, పాడియాతండా, బెట్టె తండా, సజ్జాపురం గ్రామాలకు మంచినీటి సరఫరా జరిగేలా అధికారులు ప్రతిపాదనలు పంపితే వెంటనే నిధులు మంజూరి చేయిస్తానన్నారు. ాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నిమానాయక్, మండల నాయకులు మాలోతు మోతీ లాల్‌నాయక్, బాదావత్ శివాజీనాయక్, శ్రీనునాయక్, అధ్యక్షులు నగేష్, నాయకులు మాలోతు హాతీరాం, అరుణ, ధీరావత్ రవినాయక్, బాలాజీ, నాగ్యా, శ్రీను, రమణ, వినోద్, కిషన్, సందీప్, నాగేశ్వరరావు, మంగ్య, శివ, మధు, శంకర్, హరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూర్యసహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీళ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగ రకాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యసహస్రనామ అర్చనలు, స్తోత్రపారాయణములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు,నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. తెలంగాణ నాల్గవతరగతి సూరా ్యపేట జిల్లా బాధ్యులు హుజూర్‌నగర్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా హుజూర్‌నగర్‌లో వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలాల నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల ఉద్యోగ సంఘం ఓటర్స్‌మీద డివిజన్ అధ్యక్షుడు, కార్యదర్శి సభ్యులతో మీటింగ్ నిర్వహించి హుజూర్‌నగర్ నూతన క్యాలెండర్ మరియు హుజూర్‌నగర్ కొత్త బాడీ ఎన్నికపై చర్చలు జరిపారు. ఈ కార్య క్రమంలో సూర్యాపేటజిల్లా బాడీ అధ్యక్షులు జానకి చిన ్నవెంకటేశ్వర్లు, కార్యదర్శి పి.పులయ ్య, హుజూర్‌నగర్ తాలూకా సభ్యులు పాల్గొన్నారు

# తైక్వాండో పోటీలో బెల్ట్‌లు సాధించిన విద్యార్థులు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో బాయ్స్ హైస్కూల్‌నందు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ లోఈరోజు తైక్వాండోనేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో హుజూర్‌నగర్‌లో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్న విద్యార్థులు ఎల్లో బెల్ట్, ఎల్లో వన్, గ్రీన్ బెల్ట్‌లు సాధించారు. హుజూర్‌నగర్ పట్టణంలో గత రెండు సంవత్సరాల నుంచి తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ట్రెనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించడం జరిగిందని కోచ్ ఇ.అంబేద్కర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అనేది శారీరకమానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. అలాగే స్పోర్ట్స్‌లో ఉన్నందు వల్ల విద్యార్థులకు చదువులోను, ఉద్యోగ అవకాశాల్లోను ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ అనిల్ పాల్గొని టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, శిక్షణ పొందే విద్యార్థులను పలువురు అభినందించారు.

# 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

## ..ఏర్పుల యాదయ్య

**మర్రిగూడ,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు. ఆదివారం మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామంలో ఆయన హమాలి కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ హమాలీ వర్కర్స్ కు 50 సంవత్సరాలు పైబడినవారికి ప్రతి నెల 10వేల పెన్సన్, ప్రమాదంలో మరణించిన హమాలీలకు 10లక్షలు, సహజ మరణానికి 5లక్షల రూపాయలు, వారి పిల్లల చదువులకు స్కాలర్షిప్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిదంగా హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. దేశంలో కార్మికులు , రైతులు బిజెపి ప్రభుత్వ పాలనలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేలు, ఈఎస్ఐ , ఉద్యోగభద్రత, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అదేవిదంగా వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ కూలీలకు 200ల రోజులు పని దినాలు కల్పించాలని , కూలీ 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అప్పగోని యాదయ్య, మేడ ప్రకాష్, పానకత్తుల వెంకటయ్య, మానుపాటి యాదయ్య, ఒట్టుకోటి నరసింహ, ఏర్పుల సావిత్రమ, గుణగోని సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన

## ...బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

**మర్రిగూడ,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
మేటిచందాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ , వార్డు మెంబర్లకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మాంచారు. అనంతరం వారి సేవలను గుర్తు చేస్తూ, గ్రామానికి వారు సేవలందించి మంచి పేరు తెచ్చుకున్నారని చెరుకు లింగం గౌడ్ కొనియాడారు. మేటి చందాపురం గ్రామాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి పరిచారని, ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా అన్ని విధాల సహకరించారన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్లకు గ్రామం రుణపడిఉంటుందని లింగం గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి రవి లక్ష్మిప్రసన్న , ఉప సర్పంచ్ చిలువేరు రాములు, మెంబర్లు అయితగోని గణేష్ అశ్విని, పందిరి మల్లయ్య, గొయ్యని రాధిక, దొడ్డి అనూష, లపంగి బక్కమ్మ, సోములమ్మ, కోఆప్షన్ నెంబర్స్ దొడ్డి శ్రీను, పదనమన, ఏరుకొండ లింగస్వామి, పదం రవి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అశోక్ గౌడ్, మానుపాటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల సాధనకై 16న దశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్

## మోడీ ప్రభుత్వ వైపల్యాలపై చార్జిషీట్

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

**నార్కట్పల్లి, ఫిర్బవరి 4 ప్రభాతవార్త**
కేంద్ర బిజెపి కార్పోరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషటు ప్రకటిద్దామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో సిఐటియు జిల్లా నాయకులు నగేష్ అధ్యక్షతన చిట్యాల, నార్కట్పల్లి సిఐటియు అసంఘటిత రంగాల కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధన కోస ం ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ను జైంట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో త్రి ఒక్క కార్మికుడు పాల్గొని బిజెపి ప్రభుత్వ మెడలు వంచాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతాంగ కార్మికవర్గ ప్రజా సమస్యలు పరిష్కరించలేదని, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల సమయంలోలిచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో 125 దేశాల్లో భారత్ 11వ స్థానంలో ఉందని, మానవ అభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని , వ్యూహాత్మకంగా అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలు తెగనమ్ముకుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొద్దో గొప్పో ఉపాధి దొరుకుతుందంటే అది ప్రజాపోరాటాలతో పాటు పార్లమెంటులో వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం అని చెప్పారు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని 600 రోజు వారి వేతనం ఇవ్వాలన్న డిమాండ్ ను ఖాతరు చేయడం లేదని ప్రభుత్వం మెడలు వంచేందుకు ప్రతి ఒక్కరు గ్రామీణ భారత్ బంద్లో పాల్గొన్నారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లైకిక వాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకిక వాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన అజెండా ముందు తీసుకెళ్తుంది నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకిలి మొదలైన కీలకాంశాలను ప్రజల దృష్టి నుండి మళ్ళించడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తుఉ ఇప్పుడు రామాలయం పేరుతో రాజకీయం చేస్తున్నారని, మతం వ్యక్తిగతమని అన్నారు. ఒక మతం వారు జరుపుకునే కార్యక్రమంగా కాకుండా ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తుందని , రాజ్యాంగానికి లౌకిక విలువలకు తిలోదకాలు ఇస్తూ మొత్తం ప్రభుత్వ కార్యక్రమంగా మోడీ మార్చేశారన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ లబ్దికోసమే ఈ తంతు ఇలాంటి స్వార్ధపూరిత ప్రయత్నాలను కార్మికులు రైతులు, కూలీలు, సాధారణ ప్రజానీకం అర్ధం చేసుకుని ప్రతిగటించాలని పిలుపునిచ్చారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో ప్రజావ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు శ్రామిక ప్రజలను సమన్వయం చేసేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధులు కావాలన్నారు. దేశవ్యాప్త గ్రామీణ బంద్లో లక్షలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, జిల్లా నాయకులు రాచకొండ శ్యాంసుందర్, నాయకులు ఎస్. కే. నన్నేసాబ్, సింగారపు లక్ష్మి, చింత సంగీత, మంద గోపాల్, మారయ్య, స్వామి, జడల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# నేడు మండలానికి గాధరి కిషోర్కుమార్

**మోత్కూర్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర తుంగతుర్తి నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు మోత్కూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు బాడో శ్రీనివాస్ కుమారుడు బోడ మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించడానికి విచ్చేయుచున్నారని బీఆర్ఎస్ పార్టీ మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మున్సిపాలిటీలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళ, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు హాజరు కాగలరని కోరారు.

# సాగర్ నీటితో చెరువులు నింపాలని ధర్నా

**నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**



మండలంలోని చాకిరాల గ్రామసమీపంలో సాగర్ ఎడమ కాలువపై బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం చెరువులను నింపాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ మాట్లాడుతూ వేసవికాలంలో నీటి సమస్య లేకుండా అరికట్టేందుకు సాగర్ నీటితో చెరువులు నింపాలని కోరారు. కోదాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో చెరువులు నింపుతేనే ఈ వేసవిలో త్రాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. ఇప్పటికే భూగర్భ నీటిమట్టం అడుగంటుతుండడంతో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. చెరువులను నింపకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షుడు ఎస్కే లతీఫ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి, నాయకులు పాపయ్య, బాలకృష్ణ, ప్రకాష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**
కోదాడ నుండి వయా నడిగూడెం నాయకులగూడెం మీదుగా ఖమ్మంకు బస్సు సౌకర్యం కల్పించాలని నడిగూడెం జడ్పీటీసీ బాణాల కవితనాగరాజు కోరారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినట్లు తెలిపారు. నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మండలంలోని ప్రజలు ఖమ్మం వెళ్ళాలంటే నాయకులగూడెం వరకు చేరుకుని అక్కడి నుండి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు కోదాడకు చేరుకుని అక్కడ నుండి వెళ్ళాల్సి వస్తుందని అన్నారు. ప్రజల దూరాభారం తగ్గించేందుకు గాను కోదాడ నుండి నడిగూడెం, నాయకులగూడెం మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు.

# గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## ...ఎంపిటిసి సరిత నగేష్

**మర్రిగూడ,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



త్వరలో జరుగనున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో గ్రాడ్యుయేట్ అర్హత కలిగిన ప్రజా ప్రతినిధులు, 2020కంటే ముందు డిగ్రీ పాసైన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, మును గోడు నియోజకవర్గంలోని అర్హులైన పట్టభద్రులను ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని నామాపురం ఎంపిటిసి సరిత నగేష్లు కోరారు. ఈ నెల 6వ తేదీ చివరి అని, ఓటరు నమోదుకు రెండు రోజులే సమయం ఉన్నందున ఓటరు నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఎంపిటిసి కోరారు.

# ఆత్మహత్యలకు కారణం తెలియాలంటే సిట్టింగ్ జార్జ్తో విచారణ చెయ్యాలి

## -దాసరి తిరుమలేష్

**మోత్కూర్ ప్రభాతవార్త:** భువనగిరి పట్టణంలోని మహిళ సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో ఇద్దరు విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అని, ఆ ఇద్దరు విద్యార్థినిల ఆత్మహత్యకు గల కారణాలను పూర్తిస్థాయిలో తెలియపరచడం కోసం సిట్టింగ్ జార్జ్తో విచారణ చేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిందితులను శిక్షించాలని, ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు భరోసా కల్పించేటట్లు, అదేవిధంగా చనిపోయిన కోడి భవ్య, గాదె వైష్టవిలు ఎందుకు చనిపోయారో కుటుంబ సభ్యులతోపాటు యావత్ సమాజానికి కులంకుశంగా తెలియాలంటే సిట్టింగ్ జార్జ్తో విచారణ చేయించి, ప్రభుత్వ హాస్టల్లఓ ఉండి చదువుకునే విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించాలని అన్నారు.